అనారోగ్యంతో టీడీపీ నాయకుడి మృతి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : మండలంలోని గుంట గన్నెల పంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పిత్తగుడ గ్రామానికి చెందిన తాంగుల. సీతారాం అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. ఆ పంచాయతీ సర్పంచి మోతిలాస్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి 0 తెడబారికి. చిన్న గెన్ను బాధిత కుటుంబానికి పరామర్శించారు. ఆ గ్రామంలో సందర్శించిన వారు సితారం భౌతికాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ విషయాన్ని అరకు పార్లమెంట్ అధ్యక్షుడు మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి ఆదుకోవాలని విన్నవిస్తామని వారన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించాలి

విశాలాంధ్ర - జీకే వీధి : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తరువాత నిత్య అవసరాల సరుకుల ధరలు ప్రజలకు మోయలేని భారంగా మారాయని సిపిఐ అల్లూరి జిల్లా సమితి సభ్యుడు కంకిపాటి సత్తిబాబు అన్నారు. పెరిగిన నిత్యవసరాల సరుకులు ధరలకు కాయగూరలు వంటనూనె బియ్యం పెసర కందిపప్పు దినుసులు కొనుగోలు చేసి బ్రతుకు జీవనం సాగించా లేక కార్మిక పేద, మధ్యతరగతి ప్రజలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. పెరిగిన నిత్యవసరాల సరుకులు, వస్తువుల ధరలను వెంటనే నియంత్రించాలని, ఆయన డిమాండ్ చేశారు. సామాన్య ప్రజలను దీపావళి కానుక అని ఊరిస్తూ సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామంటున్నారు. సూపర్ సిక్స్ పథకాలను వరుసగా అమలు చేయడానికి ప్రయత్ని స్తున్నామని, సాంకేతికాలు పంపడానికి ప్రభుత్వం ఆరాటపడుతుందని, సూపర్ సిక్స్ పథకాల్లో అన్నదాత సుఖీభవ పథకం ఎక్కడ రైతులకు ఖరీఫ్ సీజన్ అయిపోయింది పథకం మారి అమలు కాలేదనీ అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం ధరలు తగ్గిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వము. గతంలో అమ్మే ధరలకే మద్యం అమ్ముతున్నారని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వము మద్యం షాపులకు లైసెన్స్ ఇచ్చి విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారనీ, షాపులు చింతపల్లి సెంటర్లో కాకుండా ఊరికి శివారులో ఉండాలని అయన అన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేశగిరి కృష్ణపడాల్ ఏ.ఐ.టి.యు.సి.అధ్యక్షులు వంతాల టీఎస్ బాబు పాల్గొన్నారు.

సులభతర పద్ధతి బోధనతో మరింత విజ్ఞానం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : ఉపాధ్యాయులు సులభతర పద్ధతి బోధనతో చిన్నారుల్లో మరింత విజ్ఞానం పెంపుకు దోహదపడుతుందని సమగ్ర శిక్ష పాడేరు మానిటరింగ్ అధికారి (ఏఎంఓ) భాస్కరరావు అన్నారు. స్థానిక మండల కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులకు మూడు రోజుల బేస్ లైన్ శిక్షణ లో భాగంగా జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన సందర్శించారు. చిన్నారుల విజ్ఞానం పెంపకం క్షేత్రస్థాయిలో సులువు పద్ధతి విద్యాభివృద్ధికి బేస్ లైన్ శిక్షణ ఉపయోగకరంగా ఉంటుందని, దీన్ని పాఠశాలలో అమలు పరిచి వికాసాన్ని నింపాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం బాలికల పాఠశాలలో అదనపు గదులు నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని సునీత, సీఆర్పీలు నాగేంద్ర, సింహబలుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లైసెన్స్ ఉన్న వారు మాత్రమే బాణాసంచా అమ్మాలి

ఎస్ఐ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - చింతపల్లి : లైసెన్స్ ఉన్న వ్యాపారస్తులు మాత్రమే బాణాసంచా అమ్మాలని చింతపల్లి ఎస్ఐ వెంకటేశ్వర రావు అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి బాణాసంచా విక్రయాలు చేయాలని. బాణాసంచా నిలువలు, విక్రయాల అనుమతులు తప్పనిసరన్నారు. ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ వీడారు

విశాలాంధ్ర - జీకే వీధి : మండలంలోని పెదవలస గ్రామ పంచాయతీకి చెందిన నాయకులు తమ స్వార్థ రాజకీయాల కొరకు శుక్రవారం నాడు కూటమిలో భాగమైన జనసేనపార్టీలో చేరడాన్ని పెదవలస గ్రామపంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీవ్ర స్థాయిలో ఖండించారు. గ్రామ పంచాయితీ లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచిన రోజు గుర్తుకు రాలేదా సర్పంచ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నమని ఆ రోజున స్వార్థ రాజకీయం వైసిపిలో చేరడం సిగ్గుచేటుగా భావిస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పదవులు పొందిన నాయకులు జనసేన పార్టీలో చేరి విడ్డూరంగా మాట్లాడడం తగదని తీవ్రస్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండిపడ్డారు. తమ స్థిరాస్తులను కాపాడుకోవడానికి రాజకీయ భవిష్యత్తును ఉనికి చాటుకోవడం ఊసరవెల్లి రాజకీయాలు చేసినటువంటి స్థానిక గ్రామ పంచాయతీ నాయకులు త్వరలోనే గ్రామపంచాయతీ ప్రజానీకం తిరగబడి బుద్ధిచెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల స్థాయిలో పదవులు ఇచ్చి గుర్తించిన పార్టీ కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అటువంటి పార్టీని వీడి స్వార్థ ప్రయోజనాలు కోసం పార్టీ మారడం భావ్యమా అని వైసిపి సీనియర్ నాయకులు ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల గుండెల్లో ఉన్నాయి అన్నారు. పంచా యితీ పరిధిలో గ్రామంలో వైసీపీ తప్ప మరో పార్టీకి ప్రాతినిధ్యం వహించే అవకాశం లేదని సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్, లమ్మసింగి రమేష్, కంకిపాటి శ్రీరాములు, శరభన్న పడాల్, సిరిబల రామారావు, పూజారి మంగా, దేశేటి రాంబాబు, వీరోజి సీతమ్మ, గబులంగి బుజ్జిదొర, గబులంగి కృష్ణ, గడుతూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలతో గంజాయికి చెక్ పెట్టండి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - పాడేరు : గంజాయి నివారణకు రైతులకు ప్రత్యా మ్నాయ పంట లను అందించి జిల్లాలో గంజాయికి చెక్ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్‌కుమార్ స్పష్టం చేసారు. గంజాయి సాగు వలన సమాజానికి కలిగే చేటుపై గిరిజనులను చైతన్యవంతం చేయాలని సూచించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ, డ్వామా, పోలీస్, డి.ఆర్.డి.ఏ వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖ అధికారులతో గంజాయి నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై సోమ వారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి నిర్మూలనపై ప్రభుత్వ శాఖల వారీగా గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. గత నెలలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు, జూనియర్ కళా శాలలు, డిగ్రీ కళాశాలల్లో గంజాయి వినియోగంపై కలిగే నష్టాలపై చైతన్య కార్యాక్రమాలు అవగాహనా సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో పలు సెల్ టవర్లు, ఓఎఫ్‌సీ కేబుళ్ళకు అటవీ, రెవిన్యూ అనుమతులు

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : జిల్లాలో నిర్మించనున్న, పలు సెల్ టవర్లకు, ఆప్టికల్ ఫైబర్ లైన్లకు అటవీ, రెవిన్యూ అనుమతులు మంజూరు చేస్తూ జిల్లా స్థాయి కమిటీ ఆమోదం తెలిపింది. సోమవారం జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో పలు ప్రతి పాదనలపై చర్చి0చిన కమిటీ జాయింట్ ఇన్స్పెక్షన్ గావించి ఫారం ఎ, బిలు సమర్పించి అభ్యంతరాలు లేని ప్రాంతాలకు ఆమోదం తెలిపింది. అందులో భాగంగా పెదబయలు మండలం ఎగువ బందపల్లి, దుంబ్రిగుడ మండలం నారింజవలస లలో జియో టవర్ల నిర్మాణానికి, అదేవిధంగా గుడిసె లో సెల్ టవర్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. అరకు, పెదబయలు, దుంబ్రిగుడ మండలాలలో బహుళ రహదారులలో ఆప్టికల్ ఫైబర్ లైన్ల నిర్మాణానికి ఆమోదించారు. అదే విధంగా రంపచోడవరంలో ప్రతిపాదించిన ఏడూ రోడ్లకు పాడేరు లో ప్రతిపాదించిన రెండు రోడ్లకు, హుకుంపేటలో ప్రతిపాదించిన ఎనిమిది రోడ్లకు త్వరితగతిన జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి ఫారం ఎ, బిలు తదుపరి నవంబర్ 15న జరుగనున్న డిఎల్ సి సమావేశానికి సిద్ధమ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అడ్డతీగల, మారేడుమిల్లి లో జియో టవర్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీపీఎం పార్టీ నూతన మండల కార్యదర్శిగా సాగిన ధర్మన్న పడాల్

విశాలాంధ్ర - జిమాదుగుల : సిపిఎం పార్టీ నూతన మండల కార్యదర్శిగా సాగిన. ధర్మన్నపడాల్ ఎన్నికయ్యడం జరిగింది. మండల కమిటీ సభ్యులుగా నలుగురు మంది ఎన్నికయ్యడం జరిగింది. 1. జగ్గందొర దీనబంధు. 2. కటారి కోటేశ్వరరావు. 3. పలాని సంకయ్య. 4. ఈశ్వరమ్మ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాగిన ధర్మన్నపడాల్ మాట్లాడుతూ మూడవసారి మండల కార్యదర్శిగా ఎన్నుకున్న పార్టీ సభ్యులకు ధన్యవాదాలు. అలాగే పంచాయతీ పరిధిలో మహా దేవపురం. మద్దుల బంధ. ఊడపాలెం. గ్రామాలలో ఎర్ర మట్టి తవ్వకాలకు ప్రభుత్వం సిద్ధం చేస్తుంది. ఉద్యమానికి సిద్ధం కావాలని తెలియజేస్తు న్నాము. అలాగే మండలంలో ఎదుర్కొంటున్న సమస్యలు దీర్ఘకాలిక సమస్యలు రైతులు పండించిన పంటలు అనగా పసుపు పిప్పళ్ళు రాజమ చిక్కుళ్ళు కాఫీ మిర్యాలకు గిట్టుబాటు ధర కల్పించాలని. గిట్టుబాటు ధర కోసం చట్టం తేవాలని .జీవో నెంబర్ 3 ని చట్టబద్ధత కల్పించాలి .బోయ వాల్మీకులను జాబితాలో చేర్చరాదని .గిరిజన గురుకులాల్లో ఆశ్రమ హాస్టల్స్ లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా వంటకాలు వండి పెట్టే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలలి . అలాగే గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు రోడ్డు సాగునీరు త్రాగునీరు డ్రైనేజీలు పింఛన్లు రేషన్ కార్డులు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు తదితర సమస్యల పైన తీవ్రమైన పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీనాయకులు వనుగు సన్యాసిదొర. బాణం ధర్మారావు. మంజరి పినంనాయుడు. సలుగు సత్తిబాబు. గణపతి. మత్యంనాయుడు . బాలయ్య. తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 106 వినతులు

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు (పీజీఆర్ఎస్) వచ్చే అర్జీదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్ అసుతోశ్ శ్రీవాస్తవ తెలిపారు. అర్జీల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు. సబ్ కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం డీఆర్వో జి.కేశవనాయుడుతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఇందులో 106 మంది అర్జీదారులు తమ సమస్యలను సబ్ కలెక్టర్, డీఆర్వోకు అందజేశారు. పాచిపెంట మండలం కేరంగి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలకు రహదారి సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బంది పడు తున్నారని, కావున రహదారి మంజూరు చేయాలని ఎస్.లచ్చయ్య దరఖాస్తు అందజేశారు. సీతానగరం మండలంలోని జోగంపేటలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ 2010 నుంచి నేటి వరకు రూ.30 లక్షలు అవినీతికి పాల్పడ్డారని, కావున విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కె.సింహాచలం దరఖాస్తును అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు న్యాయం చేయాలి : ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్

విశాలాంధ్ర - బెలగాం : వాలంటీర్లకు న్యాయం చేయాలని కోరుతూ ఎఐటియుసి పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి కె.మన్మధరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించారు. స్థానిక ఎఐటియుసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్వీఎస్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాలలో 2లక్షల అరవై వేల మంది వాలంటీర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలను, కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేయడంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలు చేయడం జరిగిందని అన్నారు. గత నాలుగు నెలలుగా వలంటీర్లకు ప్రభుత్వం నుండి గౌరవ వేతనం ఇవ్వలేదని, కనీసం అటెండెన్స్ కూడా వేసుకొనే అవకాశం కల్పించడం లేదని, ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాలంటీర్లు అందరికి న్యాయం చేస్తామని నెలకు పదివేల రూపాయలు గౌరవ వేతనం ఇస్తామని వాలంటీర్లు అందరికి సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం వుండే పద్దతిలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని, అలాగే ఎన్నికల సమయంలో గత ప్రభుత్వ రాజకీయ నాయకులు ఒత్తిడి చేసి బలవంతపు రాజీనా మాలు చేయించడం వల్ల వారిలో చాలా మంది వాలంటీర్లు ఒత్తిడిని తట్టుకోలేక బలవంతంగా రాజీనామాలు చేసారన్నారు. దయచేసి వారి యందు దయవుంచి వాలంటీర్లు అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇచ్చిన మాట ప్రకారం గౌరవ వేతనం పదివేల రూపాయలు ఇప్పించాలని, గత నాలుగు నెలలుగా బకాయి ఉన్న గౌరవ వేతనాన్ని విడుదల చేయించాలని, రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసిన వాలంటీర్లను మన్నించి తిరిగి విధుల్లో కొన సాగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా మన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఉన్నత చదువులు చదువుకొని ప్రభుత్వానికి సేవ చేయాలని, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో వాలంటీర్ ఉద్యోగాల్లో చేరిన అందరి భవిష్యత్తుకు భరోసా కల్పించమని కోరుతున్నామని, వాలం టీర్లను కొనసాగించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, 5 నెలల గౌరవ వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని అన్నారు. ఎన్నికల హామీ ప్రకారం రూ. 10,000/-లు గౌరవ వేతనం పెంచి ఇవ్వాలని, గత ప్రభుత్వ రాజకీయ వత్తిళ్లతో బలవంతపు రాజీనామాలను రద్దుపర్చి వారిని కొనసాగించాలని, వాలంటీర్లకు జాబ్ చార్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు సింహాద్రి దుర్గారావు, ఉపాధ్యక్షురాలు బలగ రాధ, పెద్ద ఎత్తున వాలంటీర్లు పాల్గొన్నారు.

పోలీస్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పోలీస్ సేవలు మరువలేనివని స్థానిక శాసనసభ్యులు అలజంగి జోగారావు అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు భాగంగా పోలిసు అధికారులు సిబ్బందికి మాస్టర్ హెల్త్ చెకప్ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎంతో కీలకంగా నిలుస్తున్న పోలీసుల సేవలు ఎనలేనివని అన్నారు. దుమ్ము, ధూళి ,ఎండ వాన అన్న తేడా లేకుండా అహర్నిశలు విధుల్లో నిమగ్నం అయ్యే పోలీసులు అనేక ఆరోగ్య సమస్యలకు గురి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఆరోగ్యం బాగుంటే విధుల్లో మరింత రాణించవచ్చని అందుకోసం జిల్లా ఏర్పాటయ్యాక తొలిసారిగా మెగా వైద్య శిబిరం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. వైద్య శిబిరానికి పిలవగానే హాజరైన వివిధ విభాగాల వైద్యులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వం ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి దిలీప్ కిరణ్, ఏఎస్పి అంకిత సురాన, పోలీసు అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

విశాలాంధ్ర - బెలగాం : పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వ హించారు. ఈ సమా వేశానికి అధిక సంఖ్యలో తల్లిదండ్రులు హాజరయ్యారు. కళాశాల మౌలిక వసతులు, విద్యార్థుల యొక్క ప్రోగ్రెస్ తదితర అంశాలు చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిఐఈఓ డి. మంజుల వీణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జంజేటి రామారావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నాలుగు నెలల్లోనే నియోజకవర్గానికి 80 కోట్ల నిధులు మంజూరు

మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విశాలాంధ్ర - సాలూరు : కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన నాలుగు నెలల సమయంలోనే అభివృద్ధి పనులకు గాను సాలూరు నియోజకవర్గానికి సుమారు 80 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని రాష్ట్ర స్త్రీ శిశుసంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి. సంధ్యారాణి అన్నారు. సోమవారం మండలంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 3.65 కోట్ల నిధులతో మంజూరు అయిన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన గావించారు. ముందుగా కూర్మరాజుపేట పంచాయతీ చంద్రపువలస నుండి ముగడవలస గ్రామానికి 1.60 కోట్లతో బిటిరోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత కూర్మరాజుపేట పంచాయతీ లోనే చిన్నవలస బిటి రోడ్డు నుండి పునికిలవలస జంక్షన్ కు రూ50 లక్షలతో బిటి రోడ్డు, కొత్తవలస పంచాయతీ గుంద్రపువలస నుండి కరాసువలస పంచాయతీ కేంద్రానికి 1.55 కోట్లతో బిటిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గుంద్రపు వలస ఏర్పాటు చేసిన సభలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరాసువలస, కొత్తవలస పంచాయతీలలో శాసనసభ ఎన్నికలలో మెజారిటీ ఇచ్చారని ప్రజలకు ఋణపడి ఉంటానన్నారు. చంద్రబాబు ఆశీర్వాదం తో రెండు శాఖలకు మంత్రిగా అవకాశం కల్పించారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చొరవతోనే కేంద్రం నుండి నిధులు విడుదల అయి రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. గతప్రభుత్వం మాదిరి రాయి వేసి వదిలేయమని మూడు నెలలలో పని పూర్తిచేసి ప్రారంభోత్సవం చేస్తామన్నారు. గత ప్రభుత్వం లో నిధులు లేకుండా ఎన్నికల ముందు హడావుడి గా ప్రజలను ఏమార్చడానికి శిలాఫలకాలు ఏర్పాటు చేశారన్నారు. నియోజకవర్గం లో రోడ్లన్నీ తానే తెచ్చానని చెప్పుకుంటున్న మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు చెప్పాలన్నారు. గ్యాస్ సిలిండర్ ఉచితంగా దీపావళి నుండి అందిస్తామన్నారు. ముందు డబ్బులు చెల్లించి గ్యాస్ తీసుకుంటే 48 గంటల్లోపల మహిళల ఖాతాలలో జమ అవుతాయన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పిల్లల మానసిక ఎదుగుదలకు క్రీడలు దోహదపడతాయన్నారు. ప్రతీ పంచాయతీలో ఒక ఎకరా భూమి సేకరించి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు ఊపందుకుంటున్నాయని యువత చక్కగా చదువుకొని ఉద్యోగాలు పొందాలన్నారు. కొత్తవలస, కరాసువలస గ్రామాలకు త్వరలోనే బస్సు సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.బంజ్‌దేవ్, స్థానిక సర్పంచ్ ధర్మావతి, ఐటిడిఏ ఈఈ మణిరాజ్, ఇంఛార్జ్ డిఈ సంతోష్, మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్, ఎంపిటీసీ అప్పికొండ రమా, కూర్మరాజు పేట సర్పంచ్ ఆముదాల నళిని, కొత్తవలస మాజీ సర్పంచ్ ఆముజూరు రూపవతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర - సీతానగరం : గత ఐదు సంవత్సరాల విద్యారంగా అవలంబించిన విధానాలు విద్యారంగంలో చీడపురుగుల్లాగా వెంటా డుతున్నాయని, తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రక్షాళన చేసే బాధ్యత నేను తీసుకుంటానని యువగలం పాదయాత్రలో నేటి విద్యాశాఖమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంతో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎన్‌డిఏ ప్రభుత్వము విద్యార్థులకిచ్చిన హామీలు ఊసే లేదన్నారు. తల్లికి వందనం, పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ పై ఇచ్చిన హామీ అమలులో లేదన్నారు. హామీలు అమలు చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్ అల్లువాడ ఉమామహేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈధర్నాలో ఎస్ఎఫ్ఐ నాయకులు డేవిడ్,సురేష్, అఖి, దిలీప్, కిరణ్మై, మేఘన, విద్యార్థులు పాల్గొన్నారు.

పురపాలక సంఘ అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పురపాలక సంఘ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. స్థానిక పురపాలక సంఘంలో వివిధ విభాగాల అధికారులతో సోమ వారం ఆయన సమావేశంలో నిర్వహించారు. పట్టణంలో పారిశుధ్యనికి, త్రాగునీరు ప్రాధాన్యత మరింత పెంచాలని లక్ష్యంగా సంబంధిత అధికారులు సిబ్బంది పని చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. తాగునీటి సమస్యపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నీటి సమస్య లేకుండా ప్రతి వార్డుకీ ప్రతిరోజు నీరు అందేలా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే వీధి దీపాల నిర్వహణ సక్రంగా ఉండాలని ఎక్కడైనా లైట్లు పాడైతే తక్షణ వాటిని ఏర్పాటు చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖలపై ఉన్న సమస్యలను ప్రస్తావించారు. వాటి పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టాలి అన్న అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి శ్రీనివాసరాజు, మేనేజర్ లక్ష్మి, అసిస్టెంట్ ఇంజనీర్లు సన్యాసిరావు, అప్పారావు, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పల్లె పండుగ : ఎమ్మెల్యే నిమ్మక

విశాలాంధ్ర - సీతంపేట : మండల పరిధిలో గల పొల్ల గ్రామ సచివాలయం పరిదిలో లిపల్లె పండుగలి కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ లో పాల్గున పాలకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నిమ్మక జయక్రిష్ణ. ఈ కార్యక్రమంలో వచ్చిన సమ స్యలు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులు దిశ నిర్దేశం చేశారు అనంతరం పల్లె పల్లెకు ఎన్‌జేకే పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో పిఆర్ ఆర్డి కే.సత్యం, ఐటీడీపీ నియోజకవర్గం ఇంచార్జ్ ఇ మరక పవన్, పొల్ల గ్రామ సచివాలయం సిబ్బంది మరియు అధికారులు మరియు పాలకొండ నియోజకవర్గ ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజీ : 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
మంగళవారం 29, అక్టోబరు 2024

ఐదుగురుకి పీజీ హెచ్ఎంలగా పదోన్నతి

విశాలాంధ్ర - సీతంపేట : గత కొంత కాలంగా ఖాళీగా ఉన్న పీజీహెచ్ఎం ప్రమోషన్స్‌ను ప్రాజెక్టు ఆఫీసర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి కౌన్సెలింగ్ జరిపి అపాయింట్మెంట్ ఆర్డర్‌లు అందజేశారు. సీతంపేట బాలికల పాఠశాలకు వసంత లక్ష్మి, పిఎల్ పురం పాఠశాలకు మురళీ, ఎస్ఎల్ పురం పాఠశాలకు ఎస్‌వి ప్రసాద్ దోనుబాయి పాఠశాల ఎస్-ఎస్ సుకుమార్ మనుగ పాఠశాలకు ఈ అబ్బాయి పదోన్నతి పొందారు. ఈ కార్యక్రమంలో డిడి అన్నదొరై, డెప్యూటీ ఈవో నారాయుడు, కోటిబాబు, జిసిడివో రాములమ్మ, సూర్యం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఉండాల్సిందే : కలెక్టర్

విశాలాంధ్ర - సీతంపేట : ఐటిడిఏ లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఉండాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. త్రాగు నీటి అవసరాలను ప్రతి ఆవాసంలో గుర్తించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. తాగు నీటికి మండల స్థాయి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, ఏ గ్రామంలోనూ త్రాగు నీరు లేదు అనే ప్రశ్న తలెత్తరాదని ఆయన చెప్పారు. వేసవి కాలంలో కూడా ఎక్కడ త్రాగు నీరు కొరత లేకుండా శాశ్వత పరిష్కారం ఉండాలని, స్పష్టమైన సర్వే చేయాలని ఆయన స్పష్టం చేశారు. జల్ జీవన మిషన్ పనుల ప్రగతి వివరాలు అందించాలని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులను ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారులతో సీతంపేట ఐటిడిఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సోమవారం సమీక్షించారు. రహదారుల పనులను క్వాలిటీ తనిఖీలు పూర్తి అయిన తరువాత మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందని స్పష్టం చేశారు. మొత్తం మంజూరైన పనులు, అంచనా ఖర్చు, పొడవు, పూర్తి చేసిన పనులు వివరాలు, ప్రగతిలో ఉన్న పనులు వివరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇంజినీర్లను ఆదేశించారు. ఎంపిసిసి పనులు 14 మంజూరు కాగా ఇప్పటి రెండు పనులు ప్రారంభం కాకపోవడం పట్ల గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ అధికారులను ప్రశ్నించారు. భామిని ఏకలవ్య మోడల్ పాఠశాల భవనాలు త్వరగా పూర్తి చేయాలని, దీనిపై ఇంజినీర్ ఇన్ చీఫ్ దృష్టిలో పెట్టాలని ఆయన ఆదేశించారు. స్థానికంగా లభ్యంగా ఉన్న మానవ వనరులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి పని పట్ల వివరంగా సమాచారం అందించాలని ఆయన ఆదేశించారు. పనులు వేగవంతం కావడానికి గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాలు ప్రకారం పూర్తి కావాల్సిందేనని ఆయన అన్నారు. ఇంజినీరింగ్ సహాయకులు సహాయం తీసుకోవాలని ఆయన చెప్పారు. తాగునీరు, రహదారులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. సంక్రాంతి నాటికి పనులు పూర్తి కావాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడి భవనాల్లో మరుగుదొడ్లు, తాగు నీరుకు ఇచ్చిన డిజైన్ ను పక్కాగా అనుసరించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వహక ఇంజినీర్ పి రమాదేవి, డిప్యూటీ కార్యనిర్వహక ఇంజినీర్ సింహాచలం, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, ఇతర శాఖల ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజన కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలి

విశాలాంధ్ర - బలిజిపేట : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు.గత 23 సంవత్సరాలు నుండి మధ్యాహ్నం భోజన కార్మికులు స్కూలులో వంటలు వండి పిల్లలకు వేడివేడి భోజనాలు పెడుతున్నారని, సంవత్సరాలు పాటు నయాపైసలేకుండా సేవచేసి పోరాడి మూడు వేల రూపాయలు వేతనం సాధించు కున్నారన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేస్తామని వాళ్ల సమస్యలు పరిష్కారం చేస్తామని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ గెలిచాక కొంతమంది మధ్యాహ్న భోజన కార్మికులపై కొంతమంది నాయకులు మానసికంగా వేధించడం, నోటికి వచ్చినట్లు మాట్లాడటం వారిని తీవ్ర ఆవేదనకు గురి చేస్తుందన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు, కాటన్ చీరలు, గౌరవ వేతనం ,సబ్సిడీ గ్యాస్, మట్టి ఖర్చులు, ఇన్సూరెన్స్, పని భద్రత లాంటివి కల్పించి వారిసమస్యలు పరిష్కారం చేయాలని మండల విద్యాశాఖ కార్యాలయం అధికారి శారదకి వినతి పత్రం ఇచ్చారు. ఈకార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

'ఫీల్ గుడ్ విత్ ఫియామా' మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024 విడుదల

విశాలాంధ్ర - పాడేరు : మానసిక ఆరోగ్య సంభాషణలుకు సంబంధించిన చర్చలు జరుగుతున్న ఈ సమయంలో, 'ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024' పేరిట ఐటీసీ భారతదేశంలో మానసిక ఆరోగ్యంపై అవగాహనలు, వాస్తవాలను అన్వేషించడాన్ని నాల్గవ ఏడాది కూడా కొనసాగించింది. నీల్సెన్ ఐక్యూ సహకారంతో నిర్వహించిన ఈ సమీక్ష భారతదేశంలో మానసిక క్షేమం కోసం అవగాహన, వైఖరి మరియు ప్రవర్తనల ల్యాండ్ స్కేప్‌ను ఆవిష్కరిస్తుంది. వృత్తిపరమైన మద్దతును పొందడంలో నిరంతర అడ్డంకులను సూచిస్తూ మానసిక క్షేమం అవసరాన్ని గుర్తిం చడంలో ఇది ప్రగతిశీలతను ప్రతిబింబిస్తుంది. ఐటిసి సమీక్షకు స్పందించిన వారిలో 83 శాతం మంది మానసిక ఆరోగ్య సమస్యల విషయాన్ని మాట్లాడేందుకు సిగ్గుపడాల్సిన అవసరం లేదని విశ్వసిస్తే, 81 శాతం మంది తాము చికిత్స తీసుకుంటు న్నామని ఇతరులకు చెప్పడానికి సిగ్గు పడు తున్నారు. ఐటీసీ నిర్వహించిన ఈ ఏడాది సమీక్షకు స్పందించిన 80 శాతం జెన్ జీ వారి తల్లిదండ్రులు చికిత్సలో తమకు మద్దతు ఇస్తారని విశ్వసిస్తున్నారు.

జనసేనలో చేరిన గిరిజనులు

విశాలాంధ్ర - మక్కువ : మండలం దబ్బగడ్డ పంచాయతీ నగళ్ళు దబ్బగడ్డ గ్రామం లో గిరిజన నేత పూజారి వెంకట రావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు పెంట తిరుపతిరావు, దాకేటి రామకృష్ణ, గులిపల్లి సింహాచలం మరియు తీళ్ల జనార్ధన రావు సమక్షములో సుమారు 50 మంది గిరిజనులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరిని పెంట తిరుపతి రావు పార్టీ కండువా వేసి ఆహ్వానించటం జరిగింది. ఈ కార్యక్రమం లో మార్కొండపుట్టి జన సైనికులు కొయ్యాన జగదీశ్, అల్లు జగన్నాధం, సీదారపు సుదీర్, సీదారపు గణేష్, భాగవతుల క్రాంతికుమార్,జవ్వాది నాగభూషణ, బొంగు మోహన రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూజారి వెంకట రావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు మరియు ఆయనకు ఎస్ టి, ఎస్‌సి, బలహీన వర్గాల అభివృద్ధి పై తపన, అంబెద్కర్ రూపొందించిన రాజ్యాంగం పట్ల వున్నా నిబద్ధత పట్ల ఆకర్షితులమై జనసేన పార్టీ లో చేరుతున్నట్లు చెప్పారు. పెంట తిరుపతి రావు మాట్లాడుతూ జనసేన పార్టీని మండలంలో బలోపేతం చేయటానికి ప్రతి ఒక్క జన సైకుడు మరియు వీర మహిళలు తమ వంతు కృషి చేయవలసినదిగా చెప్పారు. ప్రతిఫలం ఆశించకుండా పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తిపు లభిస్తుందనే దానికి ఉదాహరణగా ఈ మధ్య ఆంధ్ర ప్రదేశ్ సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గ నియమితులైన రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ తమ్మిరెడ్డి శివ శంకర్ గారికి దక్కిన పదవే నిదర్శనమన్నారు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియ జేశారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటీయు యూనియన్ల పిలుపులో భాగంగా పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ ,క్లాప్ ఆటో డ్రైవర్ల పర్మినెంట్ పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిం దన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏళ్ల తరబడి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదనిముఖ్యంగా గత ప్రభుత్వంలో కార్మికుల సమస్య పరిష్కారం కోసం కార్మికుల రాష్ట్రవ్యాప్తంగా 16 రోజులు సమ్మె చేయడం జరిగిందని ఈ సమ్మెలో ప్రభుత్వం ఇచ్చిన హామీలకు హామీలకు నేటికీ జీవోలు ఇవ్వలేదని అనేక చోట్ల అక్రమంగా కార్మికులను తొలగింపులకు పాల్పడుతున్నారన్నారు. అనంతరం శానిటరీ ఇన్స్పెక్టర్ కెవిపి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కులు గొర్లె సన్యాసిరావు ఆప్కాస్ విధాన కార్మికులు నాగవంశం శంకర్రావు, చీపురుపల్లి సింహాచలం, మామిడి శివ, బంగారు రాజేష్, నాగవంశం మల్లేష్, నాగవంశం నిర్మల, ఇప్పలమ్మ, పాపులమ్మ, గంగయ్యలు, పరిమిక వరదరాజు, పర్మినెంట్ కార్మికులు మంగళగిరి శ్రీను, గుంట్రెడ్డి గంగరాజు,నాగవంశం శివ, మామిడి మజ్జి, మేస్త్రీలు కోలా చంద్ర, సాసుబిల్లి శ్రీధర్, ఇంజనీరింగ్ కార్మికులు తాడ్డి వినయ్, క్రాంతి క్లాప్ డ్రైవర్లు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు భరోసా

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : టిడిపి సభ్యత్వ నమోదు తో కార్యకర్తలకు భరోసా నిస్తోందని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు తుడుము.సుబ్బారావు అన్నారు. మండలంలోని సాగర పంచాయతీ కేంద్రంలో ఆ పంచాయతీ సర్పంచి తౌడమ్మ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమ వారం జరిగింది. సభ్యత్వాన్ని పొంది ప్రభుత్వం కల్పించే భరోసా ప్రతి ఒక్క కార్య కర్త పొందాలని ఆయన ఆకాంక్షించారు. టిడిపి ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ సభ్యత్వ సమన్వయకర్త రాజ్ కుమార్, బూత్, యూనిట్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

50 మందికి కంటి వైద్య సేవలు

విశాలాంధ్ర - సీతంపేట : మండలం దోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సమాజ్ పరివర్తన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు పుష్పగిరి విట్రియో రెటీనా ఇన్స్టిట్యూట్ వారు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి దాదాపు 22 గ్రామాల నుండి 50 మంది వరకు కంటి పరీక్షలు చేయించుకోగా 10 మంది కంటి ఆపరేషన్లకు చేయించుకోడానికి ముందుకు రావడం జరిగిందని సమాజ్ పరివర్తన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ యం. నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూరంగి. వెంకునాయుడు, పీ.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ భాను ప్రతాప్ పాల్గొని పేషెంట్లకు మందులు పంపిణీ చేశారు, కొన్ని సూచనలు తగు జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.

టపాసులు అమ్మకాలకు అనుమతి తప్పనిసరి : డీఎస్పీ రాంబాబు

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : దీపావళి పండగ పురస్కరించుకొని మందు గుండుసామాగ్రి అమ్మడంగాని, నిల్వ ఉంచడంగాని చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ ఎం. రాంబాబు హెచ్చరించారు. ఆయనజియ్యమ్మవలసలో విలేఖరులతో మాట్లాడుతూ ఎవరైనా మందుగుండు సామాగ్రి అమ్మదలచుకుంటే సబ్ కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా దరఖాస్తుచేసి తాత్కాలిక లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే క్రాకర్స్ అమ్మకాలు చేయవచ్చున్నారు.ఎక్కడైనా అనుమతులు లేకుండా క్రాకర్స్ అమ్మిన,నిల్వ ఉంచిన తమకు సమాచారం ఇవ్వాలని అయన ప్రజలను కోరారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు ఉమ్మడి జిల్లా ప్రాప్తికి జరిపించాలి

విశాలాంధ్ర - బెలగాం : ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ ఈ రోజు నుండి ప్రారంభించినందుకు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తుందని పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేష్, బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ అర్హులైన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు వివిధ సబ్జెక్టుల పాఠశాల సహాయకులు మరియు పాఠశాల సహాయకులకు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులకు జరవనున్న పదోన్నతుల ప్రక్రియలో మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు వేర్వేరు సీనియారిటీ జాబితాలను తయారుచేయాలని, సదరు పదోన్నతులు ఉమ్మడి జిల్లా ప్రాప్తికి నిర్ణయించి మునిసిపాలిటీ మరియు కార్పొరేషన్లకు వేర్వేరుగా ప్రమోషన్లు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కోరుతుందని, పదోన్నతుల ప్రక్రియ నిర్వహించడానికి సబ్జెక్టు వారి రోస్టర్ సీనియారిటీని నిర్ణయించాలని అలాగే ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల కొరకు అన్ని సబ్జెక్టుల పాఠశాల సహాయకుల నుండి ఉమ్మడి సీనియారిటీ జాబితా తయారుచేసి ఆ ప్రకారం పదో న్నతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

రక్తదానం...ప్రాణదానం

విశాలాంధ్ర - బలిజిపేట : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాల సంద ర్భంగా పార్వతీపురం జిల్లా కేంద్రంలో సోమవారం నాడు నిర్వహించిన రక్తదాన శిబిరంలో మండలము నుండి ఐదుగురు రక్త దానం అందజేశారని ఎస్సై సింహాచలం శిబిరం నిర్వహించారు. పిఎస్ఎన్ కాలేజ్ ప్రిన్సిపాల్ వి జగన్నాథం, లెక్చరర్ క్రాంతి వై.కుమార్, పి.రాజేష్, తుమరాడగ్రామానికి చెందిన బోను రవి, బలిజిపేటకు చెందిన యువకుడు బి.ఆది రక్తాన్ని దానం చేయడం పట్ల వారిని ఎస్సై పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

టీడీపీ సభ్యత్వంలో అందరూ భాగస్వాములవ్వాలి : ఎమ్మెల్యే జగదీశ్వరి

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : కురుపాం నియోజకవర్గ పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చురుగ్గా సాగాలని కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల కన్వీనర్ పళ్ళ రాంబాబు అధ్యక్షతన జరిగినది. ఈకార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులు శత్రుచర్ల విజయరామరాజు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ జగదీశ్వరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పేదల అభ్యున్నతికి పనిచేసే పార్టీఅని, కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అందులో భాగంగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారని,ఈసభ్యత్వంవలన కార్యకర్తకు గౌరవం లభిస్తుందన్నారు. ప్రతి కార్యకర్త నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని సభ్యత్వ నమోదు ప్రక్రియను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు కార్యకర్తలకు ఏదైనా ప్రమాదం జరిగితే పూర్తిస్థాయిలో ఆదుకుంటుందన్న విషయం ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆమె అన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే పార్టీ తరఫున ఐదు లక్షల రూపాయలు, గాయపడి అంగవైకల్యం సంభవిస్తే 2 లక్షల 50 వేలరూపాయలు వంటి సదుపాయాలను ప్రజలకు వివరించాలని ఆమెకోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి వైరిశర్ల వీరేశ్ చంద్ర దేవ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు ,అరకు పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, మండల పరిషత్ అధ్యక్షులు బొంగు సురేష్, ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి కృష్ణ బాబు, జోగి భుజంగరావు, మూడడ్ల సత్యంనాయుడు, లంక గోపాలం ,రేవల్ల రామమూర్తినాయుడు, బలిమి వెంకటరమణ రైతుఅధ్యక్షులు గురాన శ్రీరామ్మూర్తి నాయుడు, దాసరి రామారావు,రౌతు శశిభూషణరావు ,ఐదు మండలాల ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాల సేకరణ ధర తగ్గింపుతో పాడి రైతులకు అన్యాయం

విశాలాంధ్ర - బెలగాం : పాల సేకరణ ధరలు తగ్గించడంతో పాడి రైతులకు చాలా అన్యాయమని, ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఎపి పాల రైతుల సంఘం (ఎపి రైతు సంఘం అనుబంధం) రాష్ట్ర కార్యదర్శి కె. అజయ్ కుమార్ అన్నారు. సోమవారం పార్వతీపురం మండలం డి. ములగ గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సంఘం పరిధిలోని పాడి రైతులతో అధ్యక్షుడు తాన శంకరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విశాఖ డెయిరీలో విక్రయిస్తున్న ఆవు పాలపై మూడు రూపాయల నుండి నాలుగు రూపాయల వరకు ధరలు తగ్గించడం చాలా దారుణమని ఇది రైతులపై, ప్రజలపై తీవ్రమైన భారంగా నిలుస్తుందని, ఇప్పటికే రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని, అసలు పాడి కూడా తీసేయాలనే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో విశాఖ డెయిరీ ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం చాలా అన్యాయమని మండిపడ్డారు. ప్రభుత్వం, డెయిరీ ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో పాలు కల్తీతో పాటు, పసి పిల్లలలో, మహిళలలో, వృద్ధులలో పౌష్టికాహార లోపాలు ఎదురవుతాయని తెలిపారు. విశాఖ డెయిరీలో కంపెనేతరులు చొరబడటంవల్ల అధికారం మొత్తం కొంతమంది వ్యక్తులు చేజిక్కించుకొని తమకు ఇష్టం వచ్చినట్లు ధరలు తగ్గించుకొని, పోషణలు కూడా తగ్గిస్తున్నారని తెలిపారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని కొంతమంది దళారి వ్యక్తుల వలన డెయిరీలో రకరకాల అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, ఈ పరిస్థితిపై పాల రైతులు వేడుకొనే దుస్థితి లేదని వివరించారు. అందుకనే రైతు సంఘం అనుబంధం పాల రైతుల సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 29న గాజువాక విశాఖ డెయిరీ ప్రధాన కేంద్రం వద్ద జరిగే మహాధర్నాకు పాల రైతులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు తదితరులు, పలు గ్రామాలకు చెందిన పాడి రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించండి

విశాలాంధ్ర - పార్వతీపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్టబద్ధంగా పరిష్కారం చేయాలని పార్వతీపురం మన్యంజిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అన్నారు. సోమవారంప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 8మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం,ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లోమాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎస్ ఐ. ఫక్రుద్దీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన సమస్యలు పట్టవా....

గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి రంజిత్

విశాలాంధ్ర - బెలగాం : గిరిజన సమస్యలు పాలకులకు పట్టవా? అని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ ప్రశ్నించారు. ఈ మేరకు గిరిజనులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ అనసభద్ర, కురుపాం ఏకలవ్య పాఠశాలల్లో గిరిజన విద్యార్థులు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, చదువులు సక్రమంగా సాగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. మెనూ ప్రకారం భోజనాలు లేవని, కనీసం పర్యవేక్షణ లేదని అన్నారు. తక్షణమే పర్యవేక్షణ కోసం ఒక అధికారిని నియమించాలని డిమాండ్ చేసారు. భవనాలు పూర్తి చేయాలని కోరారు. కొత్త భవనాల్లోకి విద్యార్థులను తరలించాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరకు, కురుపాం ఎన్నికల సభల్లో ఇచ్చిన మాట ప్రకారం జీఓ నెంబర్ 3 లేదా ఆ తరహా మరో జీఓ ఇచ్చి గిరిజన డిఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేసారు. పార్వతీపురం మండలం కొత్త లిడికివలస గ్రామ గిరిజనులకు 2020 లో ఇచ్చిన డి పట్టా భూములు ఆన్లైన్ చేసి రైతు భరోసా, పిఎం కిసాన్ తదితర రాయితీలు వచ్చే విధంగా చూడాలని కోరారు. అనంతరం ఐటిడిఎ పిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు సురేష్, మల్లయ్య, ఏకలవ్య పాఠశాల విద్యారుల తల్లిదండ్రులు నిర్మల, ఉమాశంకర్, కుమార్, ఈశ్వర్రావు, ప్రకాష్, లిడికివలస గిరిజనులు గణేష్, అశోక్, ధర్మారావు, గిరిజన డిఎస్సీ అభ్యర్థులు సునీల్, అరవింద్, మౌళి, పవన్, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ శాఖకు రెగ్యులర్ ఏఈ నియమించాలి : సీపీఎం



విశాలాంధ్ర - సీతంపేట : గిరిజనులు గోడు పట్టని ఐటీడిఏ అధికారులు, అచేతనంగా మారిన హౌసింగుశాఖ సీతంపేట మండలం లో గతలో 1170 ఇల్లు లు నిర్మాణం పూర్తి కాక, బిల్లలు రాక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం కాలంలో ఎక్కడ ఒక్క ఇల్లు కూడా గృహప్రవేశం జరగలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అరకొర ఇల్లులు నిర్మాణం కు నిధులు సరిపడక, ఇసుక ఇతర సామాగ్రి కొండల పైకి తీసుకెళ్లి నిర్మాణం జరగడం లేదు. గత 5 సంవత్సరాలనుండి గృహ నిర్మాణ శాఖ కు పేర్మినెంట్ ఏ. ఈ, వర్క్ ఇన్స్పెక్టర్ లేరు. ఈ విషయం పి.ఓ. గారు, జిల్లా కలెక్టర్ గారు పట్టించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. తిరుపతి రావు. జిల్లా కమిటీ సభ్యులు ఏ. భాస్కర్ రావు డిమాండ్ చేసారు.పర్యాటక రంగ అభివృద్ధి కి ఇచ్చిన ప్రా ధాన్యత మౌలిక వసతులు కల్పన కు ఇవ్వడం లేదన్నారు. శివశంకర్ పి. ఓ. గారి టైమ్ లోహిల్ ఏరియా బాత్ రూమ్స్ నిర్మాణం సందర్భంగా 5000/- అదనంగా ఇచ్చి సహాయం చేశా రు. ఇ ప్పటికైనా గిరిజనులు ఇల్లు నిర్మాణం కు పర్మినెంట్ అది కారులు ను నియమించా లని డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం వచ్చి 150 రోజులు కావాస్తున్న సీతంపేట లో ఇసుక కేంద్రం ఏర్పాటు చేయలేదు.ఇసుక రవాణాకు అదనంగా ఐ.టీ.డి.ఏ ఆర్థిక సహాయం చేయాలనీ డిమాండ్ చేసారు.ఏ.భాస్కర్ రావు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - సీతానగరం : నవంబర్ 3న పార్వతీపురం జిల్లా కేంద్రంలో జరుగు యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభను విజయవంతం చేయాలని యూ టి ఎఫ్ సీతానగరం మండలశాఖ విజ్ఞప్తి చేసింది. మండలశాఖ ప్రతినిధులు సోమవారం మండలంలో పలుపాఠశాలలను సందర్శించి, ఉపాధ్యాయులను ప్రత్యక్షంగా కలుసుకొని కార్యక్రమానికి ప్రతిఒక్కరు హాజరుకావాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యల పట్ల నిరంతరం పోరాడుతున్న యుటిఎఫ్ బలోపేతానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు.

ఐదు వందల మీటర్ల పరిధి తరువాత మాత్రమే ఇసుక తవ్వకాలు : కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర - సీతంపేట : ఇసుక రీచ్ ల వద్ద ఉన్న బ్రిడ్జీలు, తాగు నీటి పథకాలు వంటి నిర్మాణాలకు ఐదు వందల మీటర్ల పరిధి తరువాత మాత్రమే ఇసుక తవ్వాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని సీతంపేట ఐటిడిఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించారు. పిజిఆర్ఎస్ కు మొత్తం 190 దర ఖాస్తులు అందాయి. పాలకొండ మండలం నుండి పలువురు ఇసుకపై విజ్ఞాపనలు సమర్పించడంపై ఆయన స్పందిస్తూ నిబంధనలు మేరకు ఐదు వందల మీటర్ల పరిధిలో ఇసుక తవ్వకాలు జరపరాదని స్పష్టం చేశారు. అటువంటి ప్రదేశాల్లో తవ్వకాలు జరిపే వారిపై చర్యలు తీసుకోవాలని, వాహనాలను సీజ్ చేయాలని ఆయన తహసీల్దార్లను ఆదేశించారు. మౌలిక సదుపాయాల పనులు మంజూరు చేసిన మూడు నెలలలో పూర్తి చేయాలని ఆయన అన్నారు. గోయిది పంచాయతి లో ఇతర పంచాయతీలకు చెందిన వారిని అంగన్వాడీ ఆయాలుగా నియమించారని వచ్చిన ఆర్జీలపై స్పందిస్తూ విచారణ చేయాలని ఆయన ఆదేశించారు. కె గుమడ నుండి గులివిందు పేట గ్రామం వరకు గల లబ్బ రహదారి మధ్యలో రెండు నెలల క్రింద తవ్వడం జరిగిందని, దాని వలన ప్రమాదాలు జరుగు తున్నాయని ఆర్జీ సమర్పించగా వాటిపై నివేదిక సమర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వహక ఇంజినీర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దొనుభాయిలో రెండవ వైద్య అధికారిని నియమించాలని ప్రతిపాదనలు సమర్పించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. గిరిజన ప్రాంతంలో కస్టమ్ హయర్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆధునిక వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి తెచ్చుటకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. అలికాం - బత్తిలి రహదారి పనులు త్వరగా చెపట్టుటకు చర్యలు చేపట్టాలని రహదారులు, భవనాలు శాఖ కార్యనిర్వహక ఇంజినీర్ సుబ్బారావును ఆదేశించారు. రహదార్లు, రక్షణ గోడలు, తాగు నీరు, పాఠశాల భవనాలు అడుగుతున్నారని చెప్పారు. వచ్చిన అర్జీలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. జీవనోపాధి పైన అవగాహన కల్పించాలని, ప్రభుత్వం నుండి అందుతున్న సేవలు పట్ల అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. సాక్షంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు రూ.16 వేలు చొప్పున విడుదల చేసామని, ఆయా కేంద్రాల్లో చక్కని పెయింటింగ్ లు వేయించి అందంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. సీతంపేట మండలం బీరపాడు గ్రామంలో సుమారు 250 మంది జనాభా కలిగి ఉన్నామని, మా గ్రామంలో చిన్నచిన్న గ్రామ సభలు జరుపుకొనుటకు ఇబ్బందులు పడుతున్నామని, కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్, గ్రామస్తులు కోరారు. హిరమండలం మండలం ఇప్పగూడకోలనీ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడం వలన ఆనారోగ్యానికి గురైనప్పుడు ఇబ్బంది పడుతున్నామని, గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ ఎం.రామారావు, ఇతరులు వినతి పత్రం సమర్పించారు. సీతంపేట మండలం దేవనాపురం గ్రామ పంచాయతీ లో జేపీ దేసరగూడ నుంచి జాతాపుజగతి పల్లి నుండి గోలుకుప్పగూడ గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, 4 కిలోమీటర్లు సిసి రోడ్ ను మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ సవర.మౌనిక అర్జీ కలెక్టర్ ఇచ్చారు, సీతంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను స్థాపించి సుమారు 14 సంవత్సరాలు అవుతుందని నేటికీ ఇది డిగ్రీ కాలేజ్ అని చెప్పుకునేందుకు కనీసం ఒక బోర్డు గాని, ఆర్చ్ గాని నిర్మించలేకపోయి ఉన్నారని, కాలేజీకి వెళ్లే మార్గంలో రోడ్డు అధ్వాన పరిస్థితిలో ఉందని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించాలని, నిత్యం కరెంట్ అంతరాయం వలన కనీసం ల్యాబ్ ప్రాక్టికల్స్ కూడా చేయలేకపోతున్నామని, త్రీఫేస్ విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి యశ్వంత్ కుమార్ రెడ్డి, ఎపీఓ జి చినబాబు, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజనీర్ కె చలపతిరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ పార్వతి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథ రావు, జిల్లా ఉద్యాన అధికారి కెఎస్ వర ప్రసాద్, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు, ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారి సుబ్బారావు, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వహక ఇంజనీర్ పి రమాదేవి, విద్యా శాఖ ఎడి ఎం.ఇ రమా జ్యోతి, సీతంపేట గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి అన్నాదొర తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులతో ఎంపీపీ సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - అనంతగిరి : అనంతగిరి మండల అభివృద్ధి కొరకు భవిష్యత్తు ప్రణాళిక ఏ విధంగా ఉండాలి అనే అంశాలపై మండల పరిషత్ అధ్యక్షురాలు శెట్టి నేలవేణి, మండల అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం నాడు జరిగిన ఈ సమావేశంలో ఎంపీపీ నీలవేణి మాట్లాడుతూ2024- 25 ఆర్థిక సంవత్సరంలో ఏ విధంగా ప్రణాళిక ఉంటే అభివృద్ధి జరుగుతుందో కార్యదర్శులు తగు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులు ప్రతిరోజు వస్తున్నది లేనిది హాజరు సక్రమంగా ఉన్నది లేనిది కార్యదర్శులు పరిశీలించుకోవాలని ఎంపీడీవో కుమార్ తెలిపారు ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. ప్రభుత్వ మండలంలో ఒక గ్రామ పంచాయతీని ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీగా గుర్తించటం కొరకు పంచాయతీ కార్యదర్శులు వెలుగు సిబ్బందితో సమన్వయం చేసుకుని సమాచారం సేకరించాలని ఆదేశించారు.

దీపావళి బాణసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి : జిల్లా ఎస్పీ మాధవ్‌రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం : దీపావళి బాణాసంచా విక్రయించే దుకాణాలు, తయారీకేంద్రాలు, నిలువచేసే గుడౌన్లు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకొని ఉండాలని,నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి తెలిపారు. దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి సోమవారంనాడు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. విక్రయదారులు, గోడౌన్స్, తయారీ కేంద్రాల యజమానులు పాటించవలసిన నిబంధనల గురించి వివరించారు. జిల్లాలో అనధికారంగా బాణసంచా తయారీ, విక్రయాలు, నిల్వలు చేపట్టే వారిని ముందుగా గుర్తించి, మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేటు వద్ద బైండోవరు చేయాలని అధికారులను ఆదేశించారు.గతంలో వివిధ ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల శ్రేయస్సును ఉద్దేశించి బాణాసంచా తయారీ కేంద్రాలకు, నిల్వ చేసే గోడౌన్లకు, విక్రయించే దుకాణాలకు పలు నియమ నిబంధనలు సూచించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. టపాసు దుకాణాలు నివాస ప్రాంతాలకు నిర్దిష్ట దూరంలో ఉండాలని, అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలని, ఆప్రదేశాలలో ప్రమాదం జరగడానికి అవకాశం వుండే సిగరెట్లు తాగడం,మంటలు వెయ్యడం వంటి చర్యలు చెయ్యరాదని,మండే స్వభావం వున్న పెట్రోల్, అగ్గి పెట్టెలు ఇతర వస్తువులు అనుమతించరాదన్నారు. విధులు నిర్వహించే సిబ్బంది అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన ఉండాలని,బాణాసంచా విక్రయ దుకాణాలు అధికారులు సూచించిన ప్రదేశాలలోనే ఏర్పాటు చేసుకోవాలని, జనావాసాలకు, విద్యాసంస్థలకు, వైద్యశాలలకు దూరంగా బాణాసంచా విక్రయాలు జరగాలన్నారు. బాణాసంచా విక్రయ దుకాణాల మధ్య నిర్దిష్ట దూరం ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, ప్రతీ దుకాణంవద్ద రెండు అగ్ని నిరోధక సిలెండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలను, ప్రతీ దుకాణం వద్ద అగ్ని నిరోధక సిలెండర్లు, తగినంత పొడి ఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో ఉంచాలన్నారు.మైనర్లును బాణసంచా నిల్వ, తయారు, విక్రయాలుచేసే కేంద్రాలు వద్ద పనుల్లో వినియోగించకూడదని, లైసెన్సు విక్రయదార్లు లైసెన్సు లేని వ్యాపారులకు విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవిస్తే,దానికి లైసెన్సు దారులే బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి ప్రభుత్వ నియమ నిబంధలకు లోబడి బాణసంచా విక్రయించాలన్నారు. లైసెన్సులు లేకుండా ఎవరైనా మందుగుండు సామగ్రి తయారుచేసిన, నిల్వ చేసినా, విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీహెచ్చరించారు. పోలీస్ అధికారులు వారి పరిధిలోని బాణసంచా తయారీ కేంద్రాలను, విక్రయ దుకాణాలను, నిల్వ ఉంచిన గోడౌన్ లను సందర్శించి లైసెన్స్ లు తనిఖీ చేయాలన్నారు. భద్రత ప్రమాణాలు ప్రభుత్వ నిబంధనల అనుగుణంగా ఉన్నాయా లేదా పరిశీలించాలన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను పాటించని యెడల వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా సామగ్రి అక్రమ విక్రయాలు, నిల్వలకు సంబంధించిన సమాచారం ఉంటే డయల్ 100, 112 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

పునికిలవలసలో పవర్ కట్

బిల్ కట్టలేదని ఫీజులు పీకేసిన విద్యుత్ సిబ్బంది
అధిక బిల్లులు చెల్లించలేమంటూ మంత్రికి మొరపెట్టుకున్న గిరిజనులు
విద్యుత్ అధికారులపై మంత్రి ఆగ్రహం

విశాలాంధ్ర - సాలూరు : కూర్మరాజుపేట పంచాయతీ పునికిలవలస గిరిజన గ్రామంలో ఉన్న గిరిజనులు వేలాది రూపాయలు విద్యుత్ బిల్‌లు బకాయి అంటూ సిబ్బంది ఫీజులు తీసేసిన సంఘటన జరిగింది. దీనితో గిరిజనులు తీవ్ర అవస్థలు పాలయ్యారు. ఈ విషయాన్ని సోమవారం గిరిజనసంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి దృష్టి కి తీసుకువచ్చారు. వాటికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పునికిలవలస గ్రామంలో ఉన్నవారంతా గిరిజనులే ఒక లైట్,ఫ్యాన్ ఉన్నవారే అధికం, కరెంట్ బిల్ అధికంగా వచ్చేందుకు అవకాశం లేదు. 200 యూనిట్ల వరకు విద్యుత్ బిల్ సబ్సిడీ పొందుతున్నవారు.అలాంటివారికి ఒక్కసారిగా 10,12 ,15 వేల రూపాయలు విద్యుత్ బిల్ లు రావడంతో షాక్ అయ్యారనే చెప్పాలి. దీనికితోడు బిల్ లు చూపించి వెంటనే బిల్ లు చెల్లించకపోతే ఫీజ్ కట్ చేస్తామని స్థానిక లైన్‌మెన్ చెప్పడంతో వారంతా చిన్నపిల్లల తో ఉన్నామని విడతల వారీగా చెల్లిస్తామని ప్రాధేయపడ్డారు. అయినప్పటికీ లైన్‌మెన్ ఫీజ్ లు పీకేసి విద్యుత్ సరఫరా నిలివివేశాడు. ఈ విషయాన్ని సోమవారం చిన్నవలస నుండి పునికిలవలస జంక్షన్ మంజూరు అయిన బిటిరోడ్డు శంకుస్థాపనకి వచ్చిన గిరిజన శాఖామంత్రి సంధ్యారాణి దృష్టికి మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్ తీసుకువచ్చారు.దీనితో మంత్రి సంధ్యారాణి డిఈఈ రంగారావు తో చరవాణిలో మాట్లాడుతూ తక్షణమే పునికిలవలస లో విద్యుత్ కనెక్షన్ లు పునరుద్ధరించాలని లేని ఎడల చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

తప్పెవరది అయినా శిక్ష మాకే

ఒకలైట్, ఫ్యాన్ ఉన్న తమకు ఇంత మొత్తంలో బిల్ రావడం ఏమిటో అర్థం కాలేదు. తప్పు ఎవరది అయిన శిక్ష తాము అనుభవిస్తున్నాం. ఇప్పటికే 7500 రూపాయలు చెల్లించాను.ఇంకా 8000 బాకీ ఉందని చెబుతున్నారు. నిరుపేద గిరిజనులం అయిన తాము అంతమొత్తంలో బిల్ ను ఎలా చెల్లించాలో పాలుపోవడం లేదు. మంత్రి గారు స్పందించి సమస్య పరిష్కరించాలి....

చందాపు అన్నపూర్ణ

సిక్స్‌స్టెప్స్ వెరిఫికేషన్‌లో రాయితీ కోల్పోయారు

గిరిజనులు 200 యూనిట్లు లోపు వరకు విద్యుత్ ని ఎటువంటి బిల్ లేకుండా ఉచితంగా వాడుకోవచ్చు. 2022 జూన్ నెలలో సిక్స్‌స్టెప్స్ వెరిఫి కేషన్‌లో కొంత మంది సబ్సిడీని కోల్పోయారు, వారంతా సంబంధిత ధృవపత్రాలు సచివాలయానికి సమర్పించి తిరిగి రాయితీ ని పొందవచ్చని తెలిపామన్నారు. రాయితీ రాకపోవడంతో వీరందరి పేరిట విద్యుత్ బిల్ లు జనరేట్ అయ్యాయి. ఇందులో తమ సిబ్బంది నిర్లక్ష్యం లేదు. పునికిలవలస గ్రామంలో ఫీజ్‌లు పీకేసిన వారందరికీ సోమవారం సాయంత్రానికి విద్యుత్ పునరుద్ధరించాము. **డిఈఈ రంగారావు.**

నవంబర్ 4 వీఆర్ఏల ఛలో కలక్టరేట్ విజయవంతం చేయండి

వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు ఈశ్వరరావు

విశాలాంధ్ర - కురుపాం : వీఆర్ఏల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నవంబర్ 4 వ తేదీన మన్యం జిల్లా కలెక్టరేట్లో ధర్నా నిర్వహించడం జరుగుతుందని వీఆర్ఏల సంఘ జిల్లా అధ్యక్షుడు జి. ఈశ్వరరావు తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక తహిసిల్దార్ ధర్నా నిమిత్తం వినతిపత్రం అందించడం జరిగిందని జిల్లాలో ఉన్న అందరు వీఆర్ఏలు పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల వీఆర్ఏలు పాల్గొన్నారు.

516 ఇ హైవే నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర - అనంతగిరి : బల్లుగూడ - చిలకల గెడ్డ గ్రామాల మధ్య 516 ఇ నిర్మిస్తున్న హైవే నిర్మాణానికి అనంతగిరి మండలం బిసుపురం గ్రామం నుంచి పాడేరు కలక్టర్ శౌర్యమాన్ పటేల్ సర్వే నిర్వహించారు. సోమవారం నాడు నిర్వహించిన ఈ సర్వే ఇద్దరు డి టి లు, మండల సర్వేయర్ బృందం తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వివరాల తెలుపుతూ బీసుపురం గ్రామం నుంచి వెంకయ్యపాలెం గ్రామం వరకు 79 మంది రైతుల భూమి అవసరమై ఉందన్నారు. అందుకుగాను 18.75 సెంట్లు భూమి అవసరమైందనే ఈ సర్వేలో తెలిపారు మొత్తం 24 గ్రామాల మీదుగా ఈ నేషనల్ హైవే నిర్మాణం జరుగుతుందని తెలిపారు. పట్టా లో హైవే నిర్మాణం కు భూమి కేటాయిస్తే అందుకుగాను ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయిలో సబ్ కలెక్టర్ ఈ హైవే నిర్మాణానికి భూములను పరిశీలించారు ఎవరికీ ఎటువంటి అన్యాయం జరగదని తెలిపారు సబ్ కలెక్టర్ తో పాటు మండల రెవెన్యూ సిబ్బంది సర్వేర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి

విశాలాంధ్ర - మక్కువ : మండలంలో సంబర ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అందరూ కలిసి, కట్టుగా పనిచేయాలని ఎంపీడీవో డి.డి స్వరూపారాణి అన్నారు. మండలంలోని సంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధి సంఘ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధితో పాటు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చు న్నారు. వచ్చే నిధులు ను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. అభివృద్ధిపై ప్రజల సలహాలు కూడా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి కిరణ్ కుమార్, ఎంపీటీసీ తీళ్ల. పోలినాయుడు, ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగుల జీతాల్లో జాప్యం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : నవంబర్ 1వ తేదీకి మున్సిపల్ ఉద్యోగులకు రావలసిన జీతాలలో జాప్యం జరిగే పరిస్థితి నెలకొంది. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇంజనీరింగ్, రెవెన్యూ, పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక,పరిపాలన విభాగాలలో 75 మంది ఉద్యోగులు రెగ్యులర్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నారు. అలాగే 30 వార్డుల పరిధిలోని 15 సచివాలయాలలో సుమారుగా 160 మంది సచివాలయ కార్యదర్శులు రెగ్యులర్ ప్రాతిపదికన విధులను నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగముగా ఈ మున్సిపాలిటీలో పనిచేసిన పలు విభాగాల అధికారులు బదిలీపై వేరే చోటుకు వెళ్లడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ కూడా బదిలీ కావటంతో ఇంతవరకు రెగ్యులర్ కమిషనర్‌ని ఉన్నతాధికారులు నియమించలేదు. ప్రస్తుతం ఈ కార్యాలయంలో డిప్యూటీ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న జి.శ్రీనివాసరాజు ఎఫ్ఏసి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. అయితే ఈయనకు బాధ్యతలను ఆలస్యంగా అప్పగించడంతో సాంకేతిక కారణంగా ఈ నెల జీతాలు బిల్లు పెట్టేందుకు సమయం లేకుండా పోయినట్టు సమాచారం.దీని కారణంగా ఈనెల జీతాలను 1వ తేదీకి ఉద్యోగులు పొందే అవకాశం లేకుండా పోయింది. ఇది ఇలా ఉండగా ఇదే కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న సుమారు 160 మంది ఉద్యోగులకు నవంబర్ 1వ తేదీనే జీతాలు అందించేందుకు అధికారులు సంబంధిత వేతనాల బిల్లును ప్రిపేర్ చేసినట్టు సమాచారం.

దీపావళి ధమాకాగా ఉచిత వంట గ్యాస్ బండలు

జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సీతారామ్

విశాలాంధ్ర - చింతపల్లి : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ బండలు అందించనుందని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారామ్ అన్నారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దీపావళి కానుకగా మహిళలకు మూడు ఉచిత గ్యాస్ బండలు అందించనుందన్నారు. ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ పథకం బుకింగ్ ప్రారంభం అవుతుందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పిన మాట ప్రకారం ఈనెల 31 నుంచి మార్చి 31 వరకు మొదటి సిలిండర్ ఎప్పుడైనా తీసుకువచ్చన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబం అక్టోబర్ 31 నుంచి మార్చి 31 వరకు మొదటి సిలిండర్ ఎప్పుడైనా తీసుకునే వెసులుబాటు ఉందన్నారు. గ్యాస్ సిలిండర్ విడిపించుకున్న లబ్ధిదారులకు వారు చెల్లించిన డబ్బులు 48 గంటల్లో ప్రభుత్వం తిరిగి లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేస్తుందన్నారు. ఇబ్బందులు ఏమైనా ఉంటే 1967 నంబర్ కి కాల్ చేసి సేవలు పొందొచ్చని తెలిపారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ లు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని వివరించారు. వంట గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులు చింతపల్లి లో ఉన్న గ్యాస్ కార్యాలయానికి వెళ్లి విధిగా ఈ కేవైసీ చేయించుకోవాలని, అదేవిధంగా గ్యాస్ బండలు విడిపించుకునేందుకు బుకింగ్ లు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

ప్రభుత్వ పరిశ్రమలు ప్రైవేటీకరణ చేసే ఆలోచనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలి

విశాలాంధ్ర - పాడేరు రూరల్ : వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించాలని నవంబర్ 1వ తారీఖున ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, మిగత విద్యార్థి సంఘాలు రాష్ట్ర కాన్వెన్షన్ ను ఏర్పాటు చేస్తునరని. సోమవారం అల్లూరి జిల్లా పాడేరులో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) జిల్లా నాయకత్వం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐ ఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శులు కె. రాజశేఖర్, వి. జీవన్ కృష్ణ మీడియా తో మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో, త్యాగలతో ఏర్పడ్డ వైజాగ్ (ఆర్ఐఎన్ఎల్) స్టీల్ ప్లాంట్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. దేశం లోనే అతి పెద్ద స్టీల్ ప్లాంట్, లాభాలు కూడా బాగానే సమాకూరుస్తున్న స్టీల్ ప్లాంట్ ఎందుకు ప్రైవేట్ పరం చేయనుకుంటున్నారో ప్రజలకు తెలియజేయలన్నారు. ప్రభుత్వ పరిశ్రమలను ప్రయివేట్ పరం చేస్తే చాలామంది ఉద్యోగస్తులు నిరుద్యోగులుగా మిగిలిపోతరన్నారు. కొత్త ఉద్యోగాలు రాక ఎంతోమంది యువత రోడ్డున పడతారరని ఎస్సి, ఎస్టీ అభ్యర్థులు రిజర్వేషన్ కోల్పోతారని కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేసి ప్రైవేట్ పరం చేసే ఆలోచన విరమించుకొవలన్నారు కడప ఉక్కు పరిశ్రమను త్వరగా పూర్తి చేసి ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నమన్నారు. ఈ అంశం పై నవంబర్ 1వ తారీఖున ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ లతోపాటు అన్ని విద్యార్థి సంఘాలు కలిసి రాష్ట్ర కన్వెన్షన్ కు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు చిన్నారావు, శంకర్, రాధ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండల పరిధిలోని పలు గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర పరిష్కారం చూపారు. తన నిధులతో 23 గ్రామాలకు చేతి పంపులను మంజూరు చేశారు. సుమారు రూ. 29,90,000 రూపాయిలతో నిర్మాణం కానున్న చేతిపంపు పనులకు మండలంలోని కించాయిపుట్టు పంచాయతీ పెద్దపుట్టు గ్రామంలో జెడ్పి చైర్పర్సన్ సుభద్ర కొబ్బరికాయ కొట్టి సోమవారం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ స్థానిక ఎన్నికల సమయంలో ప్రతి గ్రామానికీ వెళ్ళినప్పుడు ఆయా గ్రామస్తులు ముఖ్యంగా తాగునీటి సమస్య మీద ప్రధానంగా ప్రస్తావించారని తాను జడ్పిటిసిగా గెలిస్తే తమ గ్రామాలకు మంచినీటి కోసం చేతిపంపులను వేయించాలని కోరడం జరిగిందన్నారు. ప్రజల వినతి మేరకు 25 గ్రామాలలో చేతి పంపులు వేసేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ చేతి పంపుల మంజూరు ద్వారా తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునే అవకాశం లభించిందని ఆమె పేర్కొన్నారు. తాను ఎన్నికల్లో ఏయే గ్రామాల్లో ఏయే హామీలు ఇచ్చానో వాటన్నింటినీ నెరవేర్చినందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగానే ఈరోజు 23 గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేశానన్నారు. దీంతోపాటు మండలంలో అనేక గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సిసి రోడ్లు, డ్రైన్ లు నిర్మాణానికి జిల్లా పరిషత్తులు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిల్లో ఇప్పటికే కొన్ని నిర్మాణం జరిగాయని మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయన్నారు. మరికొన్ని భవిష్యత్తులో నిర్మాణం కానున్నాయన్నారు. తనకు అవకాశం ఉన్నంతవరకు మండలంలో ప్రతి సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని దీంతోపాటు ఉమ్మడి విశాఖ జిల్లాలో అన్ని మండలాలు గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ఇదే తరహా చొరవ చూపిస్తున్నామన్నారు. అయితే ఇప్పటికీ చాలా గ్రామాల్లో తాగునీరు సమస్య వెంటాడుతుందన్నారు. ఇటీవల విశాఖపట్నం జిల్లా పరిషత్ లో జరిగిన జెడ్పీ సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ దినేష్ కుమార్ గారే స్వయంగా పాడేరు డివిజన్లో 11 మండలాల్లో 1,350 గ్రామాలు ఇంకా అభివృద్ధికి దూరంగా ఉన్నాయని మౌలిక వసతుల కల్పన జరగలేదని వెల్లడించిన విషయాన్ని సుభద్ర పునరుద్ఘాటించారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ గ్రామాల్లో కనీస అవసరాలైన తాగునీరు, విద్య, వైద్యం వంటి వాటికి కూడా దూరంగా ఉండడం దురదృష్టకరమన్నారు. యుద్ధ ప్రాతిపదిక ఈ గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, కనీస అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వాన్నికోరారు పెదగూడ పంచాయతీ గలగండ గ్రామంలో సిసీ రోడ్డు డ్రేనేజ్ 5లక్షల జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మాణం కానున్న సిసి రోడ్డుకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎంపీపీ అరిసెల సీతమ్మ సోమవారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. సుభద్ర మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తొలిప్రాధాన్యమివ్వాలన్నారు. తాను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన దగ్గర నుంచి నేటి వరకు గిరిజన గ్రామాల్లోనూ అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలోని గ్రామాల్లో మౌలిక వస్తువులు కల్పనకు ప్రాధాన్య ఇస్తున్నట్లు పేర్కొన్నారు. తన నిధులు ఎక్కువ శాతం త్రాగునీరు, సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అరిసెల సీతమ్మ, స్థానిక సర్పంచ్ సీసా సుభాష్ చంద్ర, వైఎస్ఆర్సిపి జేసిఎస్ జిల్లా కన్వీనర్ అరబీరు జగబంధు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పాంగి పద్మారావు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి.నారాయణ రావు ఆధ్వర్యంలో స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు కు పోలీసు అమరవీరుల గురించి, సైబర్ క్రైం ,బాలలు హక్కులు, మత్తు పదార్థాలు కు అలవాటు పడటం వలన జరిగే నష్టం ,విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉంటే భవిష్యత్ ఏవిధంగా ఉంటుందనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు జి.రామగోవింద ,ప్రముఖ రచయిత ,మల్లి పురం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా దీవెన విడుదల చేయాలని కోరుతూ ర్యాలీ

విశాలాంధ్ర - కురుపాం : పెండింగ్ లో ఉన్న విద్యా వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రావాడ రామభద్రపురం జంక్షన్ నుండి ఎం ఆర్ ఓ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎం శివ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన వసతి దీవెన బకాయిలు 3480 కోట్లు విడుదల చేయాలి, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే రాజు మాట్లాడుతూ కురుపాంలోని గిరిజన సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహానికి సొంత భవనం ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న ఎఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలని, గిరిజన సంక్షేమ బాలుర కళాశాల వసతి గృహంలో అదనంగా బోర్ ఏర్పాటు చేయాలని, ఆశ్రమ పాఠశాలలో ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, ఈ సమస్యల కారణంగా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గిరిజన సంక్షేమ వసతి గృహాలలో ఆరో ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగింది. ఈ సమస్యలన్నీ కూడా సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని చెప్పారు. తహశీల్దార్ మాట్లాడుతూ తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని మిగతా సమస్యలు పై అధికారులకు తెలియజేస్తామని అందరి ముందు హామీ ఇచ్చారు. . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జీఎం వలస బాధ్యులు కే మల్లేష్, ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు ఏ. అన్నాజీ, చంటి,అరుణ్, పాల్గొనడం జరిగింది.

వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - బెలగాం : అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు వైద్య సిబ్బందికి సూచించారు. ఈ మేరకు డోకిశీల పిహెచ్సిని సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు నమోదు, రోగుల ఆరోగ్య తనిఖీ వివరాల రికార్డులు పరిశీలించారు. ప్రతీ రోజూ నమోదు అవుతున్న ఒపి, ఐపి వివరాలు పరిశీలించారు. అనారోగ్యం బారిన పడి ఆసుపత్రికి వచ్చే వారికి సమస్యను స్పష్టంగా అడిగి తెలుసుకొని తగు చికిత్స అందించాలన్నారు. అవసరమైన వారికి వార్డులో ఉంచి వైద్య సేవలందించాలన్నారు. ప్రసవాల గదిని మరియు కాన్పుల రికార్డు పరిశీలించారు. సాధారణ కాన్పు నిర్వహించడానికి అవసరమైన వైద్య పరికరాలు, ఇంజక్షన్లు లేబర్ రూంలో సిద్ధంగా ఉన్నాయా అని తనిఖీ చేసారు. పిహెచ్సిలో ప్రసవాలపై మెరుగుకై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యాక్సిన్ నిల్వలు ఐఎల్ఆర్, ఇన్వర్టర్, బ్యాటరీ పని తీరును పరిశీలించారు. ల్యాబ్ తనిఖీ చేసి ల్యాబ్ పరికరాల నాణ్యత, పని తీరును గమనించారు. సీజనల్ వ్యాధులు ఏ మేరకు అవుతున్నాయని ఆరా తీసి రికార్డులు పరిశీలించారు. సిబ్బందితో సమీక్షించి ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై సూచనలు చేశారు.

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పడకేసిన వైద్యం

మన్యంలో మెడికల్ కాలేజ్ అని గొప్పలు గిరిజనులు వైద్యం కోసం తిప్పాలి
కానరాని వైద్యులు అందుబాటులో లేని మందులు పనిచేయని ల్యాబ్లు

విశాలాంధ్ర - పాడేరు రూరల్ : అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైనటువంటి పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మెడికల్ సౌకర్యాలు ఉంటాయని సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి రోగులు తరలివస్తున్నప్పటికీ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కూడా కరువయ్యాయి గిరిజన ప్రాంతంలో సరైన వైద్యం లేక ఎంతోమంది ప్రజలు అనారోగ్య పాలై సరైన వైద్యం అందక స్థానికంగా వైద్య సదుపాయాలు లేక మరణించే సందర్భాలు అనేకం జరుగుతున్నాయి దీని నుంచి గిరిజనులు కాపాడడం కోసం జిల్లా కేంద్రమైనటువంటి పాడేరులో ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని చెప్పి కోట్ల కోట్లు ఖర్చుపెట్టి కనీసం ప్రథమ అవసరమైనటువంటి వైద్యాన్ని కూడా గిరిజనులకు అందించలేని పరిస్థితిలో ప్రభుత్వాలు ఆసుపత్రులు ఉండడం ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో జిల్లా కేంద్రానికి అత్యవసర చికిత్స నిమిత్తం వస్తున్నటువంటి గిరిజనులకు ఆసుపత్రిలో సరైన వైద్యం అందక ల్యాబులు పనిచేయక మందులు కూడా అవసరమైన మేరకు అందుబాటులో లేకపోవడంతో గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ముఖ్యంగా జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు లేక కొంతమంది సరైన సమయానికి రక్తం లేక కొంతమంది ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఏర్పడింది అంతేకాకుండా అత్యవసర చికిత్స కోసం ఉమ్మడి జిల్లా కేంద్రమైనటువంటి విశాఖలోని కేజీహెచ్ పెద్ద ఆసుపత్రికి రోగులను పంపించడానికి సరైన అంబులెన్స్ వ్యవస్థ కూడా లేకపోవడం వలన ఉన్నా అరకొర అంబులెన్సులు ఇద్దరు ముగ్గురు అత్యవసర రోగులు ఉంటే తప్ప అంబులెన్సును కేజీహెచ్ పంపించలేని పరిస్థితిలో జిల్లా ఆసుపత్రి ఉండడం శోచనీయం కనీసం తాత్కాలిక వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసినటువంటి సిటీ స్కాన్ కూడా గత నెల రోజుల నుంచి పనిచేయకపోవడం దానిపై సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ తీసుకున్న సంస్థను ప్రశ్నించక పోవడం జరుగుతుంది ప్రతిరోజు సుమారు 500 నుంచి 600 ఓపి పేషెంట్లు వస్తున్నప్పటికీ అందులో 20 నుంచి 30 సీటీ స్కాన్ చేయవలసిన ఇబ్బంది ఉన్న కూడా సంబంధిత అధికారులు దీనిపై శ్రద్ధ చూపకపోవడం ప్రభుత్వ వైద్యం పడకేసిందన్నానికి నిదర్శనం జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ పెట్టామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వాలు కనీసం ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైనటువంటి వైద్యానికి సంబంధించి ల్యాబ్ టెస్టింగ్ లు గాని మందుల విషయంలో గాని శాస్త్రచికిత్స చేసే వైద్యులను నియమించడంలో గాని రోగులకు అవసరమైనటువంటి సిటీ స్కాన్ వంటి సదుపాయాలు కల్పించడంలో గాని శ్రద్ధ చూపకు పోవడం వలన ఆదివాసీలకు వైద్యం కూడా అందని ద్రాక్షల తయారు ఐంది ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి కనీస అవసరం లో భాగమైన వైద్యం అమాయక గిరిజనులకు అందుబాటులోకి తెచ్చి వారి ప్రాణాలను కాపాడి ఆదివాసి ప్రజలకు ప్రభుత్వా ఆసుపత్రి పై భరోసా కల్పిచేందుకు పాటుపడాలని గిరిజనులు కోరుకుంటున్నారు.